నమస్తే తెలంగాణ
# హనుమకొండ
5 | శుక్రవారం 9 ఆగస్టు 2024 | HANUMAKONDA




# రోడ్డెక్కిన న్యాయవాదులు

- న్యాయవాద దంపతులపై పోలీసుల దాడికి నిరసనలు
- విధులు బహిష్కరించి.. ఎర్ర, నల్లబ్యాడ్జీలు ధరించి ర్యాలీలు


భూపాలపల్లిలో ధర్నా చేస్తున్న న్యాయవాదులు

నమస్తే నెట్‌వర్క్, ఆగస్టు8: రెండు రోజుల క్రితం జనగామ పోలీస్ స్టేషన్‌లో న్యాయవా ద దంపతులపై పోలీసుల దౌర్జ న్యానికి నిరసనగా ఉమ్మడి జిల్లావ్యాప్తంగా లాయర్లు విధులు బహిష్కరించి తమ నిరసన తెలిపారు. దాడికి పాల్పడిన సీఐ, ఎస్సై, సిబ్బందిపై కేసు నమోదు చేసి, సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. భూపాలప ల్లిలో కోర్టు నుంచి అంబేద్కర్ సెంటర్ వరకు ఎర్రబ్యాడ్జీ లతో ర్యాలీ నిర్వహించి, ధర్నా చేశారు. పరకాల పట్ట ణంలో బైక్ ర్యాలీ నిర్వహించి, అనంతరం ఆర్డీవో నారా యణకు వినతి పత్రం అందించారు. మహబూబాబాద్ పట్టణ కేంద్రంలోని కోర్టు సెంటర్‌లో బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు నిరసన వ్యక్తం చేశారు. ములుగు కోర్టు ఎదుట నిరసన కార్యక్రమాన్ని చేపట్టి పోలీసుల తీరుపై నినాదాలు చేశారు. నర్సంపేటలో విధు లను బహిష్కరించి రెడ్ రిబ్బన్ ధరించి నిరసన తెలిపారు. విధులు బహిష్కరించిన హనుమకొండ, వరంగల్ న్యాయవాదులు కోర్టు ఎదుట నిరసన ప్రదర్శన చేపట్టా రు. అనంతరం అమరవీరుల స్తూపం వరకు ర్యాలీ తీ శా రు. కార్యక్రమంలో వరంగల్, మానుకోట, పరకాల, ము లుగు, నర్సంపేట బార్ అసోసియేషన్ల అధ్యక్షులు తీ గల జీవన్ గౌడ్, కీసర పద్మాకర్ రెడ్డి, బందెల స్వామి, విన య్‌కుమార్, పుట్టపాక రవి, భూపాలపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి మహేందర్, న్యాయవాదులు పాల్గొన్నారు.

## జనగామ సీఐ, ఎస్సైపై బదిలీ వేటు

జనగామ చౌరస్తా, ఆగస్టు 8 : జనగామ అర్బన్ సీఐ ఎల్ రఘుపతిరెడ్డితో పాటు ఎస్సై పీ తిరుపతిని పోలీస్ హెడ్ క్వార్టర్స్‌కు బదిలీ చేస్తూ గురువారం సీపీ అంబర్ కిశోర్ ఝా ఉత్తర్వులు జారీ చేశారు. అలాగే, కానిస్టేబుల్ బీ కరుణాకర్‌ను ఏఆర్‌కు అటాచ్ చేసి నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. కాగా, వరంగల్ సీసీఎ స్‌లో విధులు నిర్వర్తిస్తున్న ఇన్‌స్పెక్టర్ దామోదర్‌రెడ్డిని జనగామ అర్బన్ సీఐగా నియమించారు. ఈ నెల 5న జనగామ అర్బన్ పీఎస్‌లో ఓ కేసు విషయంలో వివాదం తలెత్తడంతో స్థానిక న్యాయవాదులైన అమృతరావు, కవిత దంపతులపై సీఐ రఘుపతిరెడ్డి, ఎస్సై తిరుపతి, కానిస్టేబుల్ కరుణాకర్ దాడి చేసినట్లు ఫిర్యాదు రావడంతో బుధవారం సదరు పోలీసు అధి కారులు, సిబ్బందిపై కేసు నమోదు చేశారు. మూడు రోజులుగా పోలీసులకు వ్యతిరేకంగా రాష్ట్ర వ్యాప్తంగా న్యాయవాదుల నుంచి తీవ్రమైన నిరసనలు, ఆందో ళనలు వెల్లువెత్తడంతో తాజాగా బాధ్యులైన అధికా రులు, సిబ్బందిపై సీపీ అంబర్ కిశోర్ ఝా బదిలీ వేటు వేశారు.

## హైకోర్టు ఏజీపీగా రూహీ నబీల


రూహీ నబీల

వరంగల్ లీగల్, ఆగస్టు 8 : హనుమకొండకు చెందిన రూహీ నబీలను హైకోర్టు అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడ ర్‌గా నియమిస్తూ గురువారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. రూహీ ఇంటర్ వరకు హనుమకొండలో, ఎల్ఎ ల్‌బీ, ఎల్ఎల్ఎం ఉస్మానియా యూనివర్సిటీ కళాశాలలో చదివారు. ఆమె తండ్రి మహమూద్ వరంగల్ జిల్లా కోర్టులో న్యాయవాదిగా, ప్రభుత్వ న్యాయవాదిగా పనిచే శారు. రూహీ తండ్రి బాటలో నడిచి మొదట వరంగల్ కోర్టులో పనిచేసి ఇటీవలే హైకోర్టులో ప్రాక్టీసు మొదలు పెట్టారు. ఆమె క్రమశిక్షణ, పని విధానం చూసిన ప్రభుత్వం ఏజీపీగా నియమించింది. రూహీ నబీలను కేసముద్రం మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గంట సంజీవ రెడ్డి, సూరపనేని నాగేశ్వర్ రావు, బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు ఆనంద్ మోహన్, వరంగల్ బార్ అసో సియేషన్ అధ్యక్షుడు జీవన్ గౌడ్, హనుమకొండ బార్ అసోసియేషన్ నాయకులు జంగ స్వప్న, రమాదేవి, న్యాయవాదులు సాయిని నరేందర్, రెహమాన్, ఆండాలు, రాధికాశర్మ, శిరీష్, పరిస్మిత సైకియా, ముఖ్రం ఖాన్ అభినందించారు.

## సబ్సిడీ పథకాలను వినియోగించుకోవాలి

- రాష్ట్ర బీసీ, రవాణా శాఖల మంత్రి పొన్నం
- వ్యవసాయ, అనుబంధ శాఖల పథకాలపై రైతులకు అవగాహన


ఎల్కతుర్తి : మాట్లాడుతున్న మంత్రి పొన్నం ప్రభాకర్

ఎల్కతుర్తి/భీమదేవరపల్లి, ఆగస్టు 8 : ప్రభుత్వాలు రైతులకు సబ్సిడీ కింద అందిస్తున్న పథకాలను రైతులు వినియోగించుకోవాలని రాష్ట్ర బీసీ, రవాణా శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ కోరారు. గురువారం హనుమ కొండ జిల్లా ఎల్కతుర్తి మండలం కోతులనడుమ, ఎల్క తుర్తి, భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూర్, మల్లారం రైతువేదికల్లో వ్యవసాయ, అనుబంధ రంగాల శాఖల అధికారులు, రైతులతో సమావేశం నిర్వహించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సబ్సిడీపై అందిస్తున్న పథకా లపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా రైతులు, అధికారులతో సమావేశాలు నిర్వహిస్తున్నామన్నారు. ప్రభుత్వాలు అందించే సబ్సిడీ పథకాలపై రైతులకు సరైన అవగాహన లేక వాటిని వినియోగించుకోలేక పోతున్నా రని అన్నారు. రైతులు తమకు నచ్చిన పథకాలకు సంబం ధించి అధికారులకు దరఖాస్తు చేసుకొని లబ్ధి పొందాలని, బ్యాంకు అధికారులతో సైతం మాట్లాడతానన్నారు. దేవా దుల ప్రాజెక్టు కాలువలకు మరమ్మతు పనులు పూర్తిచేసి చివరి ఆయకట్టు వరకు నీళ్లు అందేలా చూస్తానన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే రూ. లక్షన్నర లోపు రుణాలను మాఫీ చేసిందని, త్వరలోనే రూ. 2లక్షల వరకు మాఫీ చేస్తుందన్నారు. అనంతరం ఎల్కతుర్తి మహిళా సంఘాల గ్రూపులకు రూ. 3.12 విలువైన చెక్కులను అందజేశారు. ఆర్డీవో వెంకటేశ్, డీఆర్డీవో శ్రీనివాస్‌రావు, ఏడీఏ దామోదర్‌రెడ్డి, ఉద్యాన శాఖ జిల్లా అధికారి సుష్మిత, తహసీల్దార్లు జగత్‌సింగ్, ప్రవీణ్, ఎంపీడీవోలు విజయ్ కుమార్, వీరేశం, ఎల్‌సీఎస్ చైర్మన్ శ్రీపతి రవీందర్‌గౌడ్, ఎల్కతుర్తి నాయకులు ఎలిగేటి ఇంద్రసేనారెడ్డి, సుకినె సంతాజీ, గోలి రాజేశ్వర్‌రావు, బొమ్మనపల్లి అశోక్‌రెడ్డి, భీమదేవరపల్లి నాయకులు చిట్టి ఐలయ్య, కొలుగూరి రాజు, ఆదర్ రవీందర్, మూసకోయిల ప్రకాష్, చంద్రశే ఖర్‌గుప్తా, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

## వాగు దాటి.. పరీక్షలు చేసి

**గొత్తికోయలకు వైద్యం అందించిన సిబ్బంది**


వాగు దాటుతున్న వైద్య సిబ్బంది

ఏటూరునాగారం, ఆగస్టు8: మండ లంలోని చిన్నబోయినపల్లి సమీపంలోని రాయబందం గొత్తికోయగూడేంలో వాగు దాటి వెళ్లి గొత్తికోయలకు వైద్యసేవలందిం చారు. వైద్యురాలు అన్మిష బృందం గురు వారం చిన్నబోయినపల్లి-రాయబందం గ్రామాల నడుమ ప్రవహిస్తున్న వాగును దాటి కాలినడకన వెళ్లి గ్రామంలో వైద్య శిబిరం నిర్వహించారు. గ్రామస్తులకు వైద్య సూచనలు చేశారు. జ్వరాలపై అవగాహన కలిగించి, అవసరమైన పరీక్షలు చేసి జ్వరం ఉన్న వారికి మందులు పంపిణీ చేశారు.


వాజేడులో ఇటీవల కురిసిన వర్షంతో వేసిన వరి నాట్లు

# పంటలకు ఊపిరి

### మెట్ట, వాణిజ్య పంటలను బతికించిన తాజా వర్షం

- ఊపందుకున్న వరి నాట్లు
- సాగునీరు ఇవ్వని సర్కారు
- వర్షపు నీరే రైతులకు ఆధారం

**మూడు రోజులుగా కురుస్తున్న వర్షం పంటలకు ఊపిరి పోసింది. ఈ సీజన్‌లోనే ఇవి భారీ వానలు కావడంతో ఉమ్మడి వరంగల్ జిల్లాలోని మెట్ట, వాణిజ్య పంటలకు ప్రాణం వచ్చింది. తొలకరి పలకరించగానే ఎప్పటిలాగే రైతులు పంటలు వేశారు. జూన్ నుంచి ఇప్పటి వరకు మోస్తరు వాన కురవడంతో చెరువుల్లోకి నీరు చేరలేదు. బోర్లు, బావుల్లో నీటిమట్టం పెరగలేదు. దీనికి తోడు రాష్ట్ర ప్రభుత్వ నిర్వా కంతో ప్రాజెక్టుల నుంచి నీటి సరఫరా జరగకపోవడంతో పూర్తిస్థాయిలో పంటల సాగు జరగలేదు. ఈ నేపథ్యంలో పంటలకు సరిపడా నీరు లేక ఎండిపోయే పరిస్థితి నెలకొంది. ఈ సమయంలో ఇటీవల కురిసిన వానలతో పరిస్థితి కొంత మేర మెరుగుపడగా, వరి నాట్లు ఊపందుకున్నాయి. కాగా, ఒక్క జనగామ జిల్లాలో తప్ప వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, ములుగు, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల్లో సాధారణం కంటే ఎక్కువ వర్షపాతం నమోదైంది.**

*- వరంగల్, ఆగస్టు 8 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)*

సాగు సీజన్ మొదలైన జూన్ 1 నుంచి గురువారం వరకు ములుగు జిల్లాలో 50 శాతం, జయశంకర్ భూపాలపల్లిలో 37, వరంగల్‌లో 23, మహబూబాబా ద్‌లో 16, హనుమకొండ జిల్లాలో 10 శాతం అధిక వర్షపాతం నమోదు కాగా, జనగామ జిల్లాలో సాధారణం కంటే 2 శాతం తక్కువ వాన కురిసింది. మొదట్లో వానలు లేక వరి సాగుకు ఇబ్బందులెదురై నప్పటికీ ప్రస్తుత వర్షాలతో నాట్లు ఊపందుకున్నాయి. ఉమ్మడి వరం గల్ జిల్లాల్లో వానకాలం పత్తి, వరి ప్రధాన పంటలుగా ఉంటున్నాయి. ప్రస్తుతం ఈ పంటల విస్తీర్ణమే ఎక్కువగా ఉంది. కాల్వల్లో నీళ్లు రాక పోవడంతో ఆలస్యమైన వరి నాట్లు ఈ నెలాఖరు వరకు కొనసాగే పరి స్థితి ఉన్నది. ఈ సీజన్‌లో కాల్వల్లో నీళ్లు రాక, వానలు ఆశించిన మేరకు కురవక, చెరువుల్లోకి నీరు చేరక బావులు, బోర్లలో నీటి మట్టం పెరగలేదు. దీంతో వరి సాగు ఆలస్యం కాగా, నాట్లు వేసిన తర్వాత వానలు పడకపోతే పంటను కాపాడుకునేందుకు ఇబ్బందులు పడాల్సి వస్తుందని రైతులు ఆందోళన చెందుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి కాళేశ్వరం, దేవాదుల ప్రాజెక్టుల నుంచి సాగునీటిని సరఫరా చేయాలని కోరుతున్నారు.

**వానకాలంలో వర్షపాతం(మిల్లీ మీటర్లలో)**

| జిల్లా | సాధారణం | కురిసింది | తేడా (శాతంలో) |
|---|---|---|---|
| వరంగల్ | 467 | 578 | +23 |
| హనుమకొండ | 484 | 536 | +10 |
| మహబూబాబాద్ | 447 | 520 | +16 |
| ములుగు | 657 | 986 | 50 |
| భూపాలపల్లి | 546 | 751 | +37 |
| జనగామ | 384 | 374 | - 2 |

**పంటల సాగు(ఎకరాల్లో)**

| జిల్లా | సాధారణం | సాగైంది |
|---|---|---|
| వరంగల్ | 2,27,692 | 1,98,953 |
| హనుమకొండ | 1,30,377 | 1,60,778 |
| మహబూబాబాద్ | 2,61,175 | 2,28,391 |
| ములుగు | 1,23,318 | 41,516 |
| భూపాలపల్లి | 1,62,976 | 1,06,773 |
| జనగామ | 2,64,612 | 1,99,218 |

**ప్రధాన పంటలైన పత్తి, వరి సాగు(ఎకరాల్లో)**

| జిల్లా | పత్తి | వరి |
|---|---|---|
| వరంగల్ | 1,14,251 | 51,352 |
| హనుమకొండ | 75,724 | 75,090 |
| మహబూబాబాద్ | 78,332 | 58,382 |
| ములుగు | 18,156 | 17,633 |
| భూపాలపల్లి | 88,425 | 12,224 |
| జనగామ | 97,225 | 92,115 |




కేసముద్రంలో ధర్నా చేస్తున్న గ్రామపంచాయతీ కార్మికులు

## కనీస వేతనం ఇవ్వాల్సిందే

- పెండింగ్ సమస్యలను పరిష్కరించాలి
- పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలి
- ఉమ్మడి జిల్లావ్యాప్తంగా జీపీ కార్మికుల ధర్నాలు

నమస్తే నెట్‌వర్క్, ఆగస్టు 8: కనీస వేతనం రూ. 26,000 ఇవ్వాల్సిందే నని గ్రామ పంచాయతీ కార్మికులు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఉమ్మడి జిల్లావ్యాప్తంగా వారు విధులు బహి ష్కరించి, జీపీ, ఎంపీడీవో కార్యాల యాల ఎదుట ధర్నా చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పంచాయతీ సిబ్బందిని మల్టీపర్పస్ విధానం నుంచి విముక్తి చేయాలన్నారు. ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి నేరుగా వేతనాలు అందజేయాలన్నారు. జీవో 51ని రద్దు చేయాలని కోరారు. పీఎఫ్, ఈఎస్ఐ వంటి సౌకర్యం కల్పించాలన్నారు. కారోబార్, బిల్‌కలెక్టర్లను అసిస్టెంట్ కార్యదర్శులుగా నియమించా లని డిమాండ్ చేశారు. విధి నిర్వహణలో ప్రమాదం జరిగితే ఆ కుటుంబానికి రూ.10 లక్షల నష్టపరిహారాన్ని చెల్లించాలన్నారు. సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం స్పందించకుంటే నిరాహార దీక్షలు చేపడుతామని హెచ్చరించారు. సిబ్బందితోపాటు సీఐటీయూ, ఏఐటీయూసీ, సీపీఎం, టీఎస్ ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు.

## షెడ్డులోకి అంబులెన్స్‌లు



షెడ్డులో పార్కింగ్ చేసిన అంబులెన్స్‌లు

గూడూరు, ఆగస్టు8: మండల కేంద్రంలోని కమ్యూనిటీ హెల్త్ సెంట ర్‌లో ఏర్పాటు చేసిన షెడ్డులో అంబులెన్స్‌లు పార్కింగ్ చేశారు. గురువారం 'నమస్తే తెలంగాణ'లో ప్రచు రిత మైన 'అంబులెన్స్ బయట.. బైక్‌లు లోపల' కథనానికి అధికారులు స్పందించారు. గురువారం నుంచి అంబులెన్స్‌లు షెడ్డులోనే పార్కింగ్ చేస్తున్నారు. దవాఖానలో 108, 102 వాహనాలు రోగులకు అందుబాటులో ఉంటాయి. వీటిని షెడ్డు బయట పార్కింగ్ చేయడంతో వాటికి మరమ్మతులు వస్తున్నాయి. షెడ్డు నిర్మించినా కొన్ని సార్లు బయటనే పార్కింగ్ చేస్తున్నారు. కాగా నేటి నుంచి షెడ్డులోనే అంబులెన్స్‌లను నిలపాలని దవాఖాన సూపరింటెం డెంట్ డాక్టర్ వీరన్న వాహన డ్రైవర్లకు సూచించారు. ఇతర వాహనాలు పార్కింగ్ చేయకుండా చూడా లని సెక్యూరిటీ గార్డులకు సూచించారు.

## మూగ వేదన చూడలేక..

**రోడ్డుపై ఈనిన ఆవు కోసం ట్రాఫిక్ మళ్లించిన కానిస్టేబుల్**

సుబేదారి, ఆగస్టు 8: హనుమకొండ బస్‌స్టేషన్ జంక్షన్‌లో గురువారం సాయంత్రం రోడ్డుపై వాహనాల రద్దీ సమయంలో ఆవు దూడకు జన్మనిచ్చేందుకు ఇబ్బంది పడుతోంది. అక్కడే డ్యూటీలో ఉన్న హనుమకొండ ట్రాఫిక్ కానిస్టేబుల్ గంగాధరి రమేశ్ గమనించాడు. బారికేడ్లను ఆవు చుట్టూ అడ్డుపెట్టి ట్రాఫిక్ దారి మళ్లించాడు. ఆవు దూడకు జన్మనిచ్చిన తర్వాత బస్‌స్టేషన్ సమీపంలోని గోశాల యజమాని బుచ్చిరాజుకు సమాచారం అందించాడు. అతడు వచ్చి ఆవు, ఆడ దూడను గోశాలకు తీసుకువె ళ్లాడు. ఈ సందర్భంగా పలువురు కానిస్టేబుల్‌ను అభినందించారు.


రోడ్డుపైనే ఆవు, దూడ

# అప్పుడు కొంటమన్నరు.. ఇప్పుడు వద్దంటున్నరు..


ఖరీదు చేసిన కార్పెట్లను బండిల్స్ కడుతున్న సిబ్బంది

- ఆంధ్రా అధికారుల తీరుతో నేతన్నలకు అన్యాయం
- నిలిచిపోయిన లక్షలాది రూపాయల కార్పెట్ల బండిల్స్
- తెలంగాణ సర్కారు జోక్యం చేసుకోవాలంటూ విన్నపం

పోచమ్మమైదాన్, ఆగస్టు 8 : ఆనాడు ఆప్కో (ఆంధ్రప్రదేశ్) అధికారులు ఓరుగల్లుకు వచ్చి వరంగల్ కొత్తవాడలోని చేనేత సంఘాల నుంచి కార్పెట్లు కొనుగోలు చేశారు. స్టాంపింగ్ కూడా వేశారు. తీరా నేడు కార్పెట్లు మాకొద్దంటూ మొండికేయడంతో నేతన్నలు ఆందోళన చెందు తున్నారు. అక్కడి గత ప్రభుత్వం హయాంలో మాదిరిగా టీడీపీ ప్రభుత్వం కూడా ఆప్కో ద్వారా కొనుగోలు చేసిన కార్పెట్లను బండిల్స్ చేయించి, ప్రస్తుతం స్టాకును మీ వద్దనే ఉంచుకోవాలంటూ అధికారు లతో పాటు ప్రజాప్రతినిధులు సైతం ఆర్డర్ జారీ చేయడంతో కొత్తవాడ సంఘాల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. దీంతో నేతన్నలు రోడ్డున పడే దుస్థితి ఏర్పడింది. వివరాల్లోకి వెళ్తే... ఓరుగల్లు నేత కార్మికులు తయారు చేసిన కార్పెట్లను ఆంధ్రప్రదేశ్‌లో ఉపయోగించడానికి ఏపీ స్టేట్ హ్యాండ్లూమ్ కోఆపరేటివ్ సొసైటీ (ఆప్కో) అధికారులు ఏటా రెండు, మూడుసార్లు కొనుగోలు చేయడం ఆనవాయితీగా వస్తున్నది. ప్రతిసారి లక్షలాది రూపాయల కార్పెట్లను కొనుగోలు చేయడం వల్ల తెలంగాణ నేతన్నలకు ఉపాధి లభించేది. తెలంగాణలోని టెస్కో, ఏపీలో ఆప్కో ద్వారా కార్పెట్లు కొనుగోలు చేస్తుండటంతో నేతన్నలకు చేతినిండా పని దొరికే పరిస్థితి ఉండేది.

**గత నెలలో ఖరీదు... నేడు నిరాకరణ**

ఏపీ నుంచి వచ్చిన ఆప్కో అధికారులు వరంగల్ కొత్తవాడలోని దాదాపు 15 సంఘాల నుంచి కార్పెట్లను కొనుగోలు చేయడానికి అక్కడి టెక్నికల్ ఆఫీసర్ శ్రీనివాస్‌ను గత నెల 21, 22 తేదీల్లో పంపించారు. కొత్తవాడ, ఆటోనగర్, తుమ్మలకుంట, ఉప్పుమల్లయ్య తోట, ఎల్‌బీ నగర్‌లోని పలు సంఘాల నుంచి దాదాపు 21 వేల కార్పెట్లను (రూ. 65 లక్షలు) ఖరీదు చేశారు. స్టాంపింగ్ కూడా వేసి బండిల్స్ కట్టారు. అలాగే రానున్న కాలంలో 2 లక్షల కార్పెట్లను కొనుగోలు చేస్తామని హామీ ఆర్డర్ కూడా ఇచ్చారు. దీంతో ఇక్కడి నేతన్నలు కార్పెట్లను బండిల్స్ కట్టి సిద్ధం చేశారు. ఈ నెలలో వీటిని తీసుకెళ్లడానికి ఏపీ నుంచి లారీలు వస్తాయని ఎదురుచూస్తున్న తరుణంలో అక్కడి ఆప్కో అధికారులు కార్పెట్లను తీసుకోవడం లేదంటూ సమాచారం పంపించారు. ఖరీదు చేసిన బిల్లును కూడా క్యాన్సిల్ చేస్తామన్నారు. అయితే స్టాంపింగ్ వేసిన తర్వాత ఈ కార్పెట్లను ఎవరూ కొనుగోలు చేయరని, బిల్లు కూడా చేసిన తర్వాత తమ పరిస్థితి ఏమిటంటూ నేతన్నలు ప్రశ్నిస్తున్నారు.


కార్పెట్లను పరిశీలిస్తున్న ఆప్కో అధికారి శ్రీనివాస్

**కనికరించని అధికారులు, ప్రజాప్రతినిధులు..**

కార్పెట్లు, బెడ్ షీట్లకు పేరొందిన కొత్తవాడ ప్రాంతంలో అధికంగా ఉన్న కార్మికులు పలు సంఘాల ద్వారా చేనేత ఉత్పత్తులు తయారు చేస్తుంటారు. తెలంగాణతో పాటు ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం కార్పెట్లను కొనుగోలు చేస్తుం డడంతో నేత ఉత్పత్తులకు డిమాండ్ పెరి గింది. దీంతో నేతన్నలకు చేతినిండా పని దొరికింది. కాగా, పలు నేత సంఘాల ప్రతినిధులు కొద్ది రోజుల నుంచి విజ యవాడలో ఉంటూ ప్రజాప్రతినిధులు, అధికారుల చుట్టూ తిరిగినా ఫలితం లేదని తెలుస్తున్నది. చేనేత జౌళిశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ, ఎండీకి, చివరకు అక్కడి ఓఎస్డీ, చేనేత శాఖ మంత్రి సబితకు విన్నవించినా అంగీకరించడం లేదని సమా చారం. కనీసం కొనుగోలు చేసిన వాటినైనా తీసు కోవాలని విజ్ఞప్తి చేసినా ఫలితం లేదని తెలుస్తుంది. ఈ పరిస్థితుల్లో చేనేత కార్మికులు, సంఘాలను ఆదు కోవడానికి కాంగ్రెస్ సర్కారు జోక్యం చేసుకోవాలని కోరుతున్నారు. కనీసం కొనుగోలు చేసిన కార్పెట్లను తీసుకునేటట్లు చేయాలంటున్నారు.

## ఆలయాల పునరుద్ధరణకు చర్యలు

### ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్

ఖిలావరంగల్, ఆగస్టు 8: నిరాదరణకు గురైన ఆల యాల పునరుద్ధరణకు చర్యలు తీసుకుంటామని రాష్ట్ర దేవాదాయ, రెవెన్యూ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్ అన్నారు. గురువారం ఆమెతోపాటు సమా చార పౌర సంబంధాల శాఖ కమిషనర్ హనుమంత రావు, వరంగల్ కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అదనపు కలెక్టర్ సంధ్యారాణి ఖిలావరంగల్‌లో పర్యటించారు. కోటలోని మండలమ్మ, నేల శంభునిగుడి, త్రికూటాల యాలు, ఏకశిలగుట్టను సందర్శించారు. కోటలోని 14 ఆలయాల ఆధారాలు సేకరించేందుకు ప్రముఖ చరిత్ర కారులు, నిపుణులతో కమిటీ ఏర్పాటు చేసి దేవాలయా లను పునరుద్ధరిస్తామన్నారు. అలాగే, ఆలయాల్లో నిబంధనల మేరకు దేవతామూర్తులను ప్రతిష్ఠించను న్నట్లు వెల్లడించారు. ఆమె వెంట కేంద్ర పురావస్తు శాఖ డీఈ చంద్రకాంత్, ఏఈ కృష్ణచైతన్య, సీఏ మల్లేశం, ఏడీ మల్లూనాయక్, ఖిలావరంగల్ తహసీల్దార్ నాగేశ్వర్ రావు, సీఐ మల్లయ్య, టీజీటీడీసీ కోట ఇన్‌చార్జి అజ య్, కార్పొరేటర్ బైరబోయిన ఉమ పాల్గొన్నారు.


ఏకశిలగుట్టను పరిశీలిస్తున్న ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్